Pages - 60 - Rs. 10/-

# శివానంద భారతి

దివ్య జీవన ఆధ్యాత్మిక, సాంస్కృతిక మాసపత్రిక

శ్రీ విళంబి : - నిజ జ్యేష్ఠం
ఆషాఢం

జూలై : 2018

సంపుటి : 16 సంచిక - 9



స్వామి శివానంద



స్వామి చిదానంద



స్వామి దేవానంద



స్వామి సత్యవ్రతానంద

ఋగ్వేదమ్
యజుర్వేదమ్
సామవేదమ్
అధర్వణవేదమ్

ఆషాఢ పూర్ణిమ
గురు పూర్ణిమ
వ్యాస జయంతి
27 జూలై 2018



## ఏ.పి.డివైన్ లైఫ్ సొసైటి

శ్రీ శివానందాశ్రమం, పద్మారావునగర్, సికింద్రాబాద్, తెలంగాణ రాష్ట్రం

*Spiritual Monthly Magazine* : **SIVANANDA BHARATHI**

**గురు పూర్ణిమ**



వేదవ్యాస మహర్షి

# గురు వందనమ్

**(27 జూలై 2018)**

మాతృదేవోభవ అని మాతృవందనమ్ చేస్తాం ! పితృదేవోభవ అని పితృవందనం చేస్తాం ! ఆచార్య దేవోభవ అని గురువుకు వందనం చేస్తాం !

వేదాలు విభజించి, అష్టాదశ పురాణాలు, అష్టాదశ ఉపపురాణాలు రచించి, తనివితీరక హరివంశం ప్రవచించి, భారతం, (అందులో భగవద్గీత) బ్రహ్మసూత్రాలు రచించి ప్రపంచానికి జ్ఞానభిక్ష పెట్టిన మహర్షి వేదవ్యాసభగవానుడు. ఆయన పుట్టిన రోజు ఆషాఢ పౌర్ణమి. ఆ రోజే వ్యాస జయంతి పేరిట బాదరాయణ భగవానుని స్మరించుకొంటాం !

ఆయన కథలూ – గాథలూ వివరించుకొంటాం ! ఎందుకింతగా జ్ఞానాన్ని ప్రపంచాని కందించాలుకొన్నాడో అదంతా విశ్లేషించుకొంటాం ! ఆయనను పూజించి, భావించి, ఉపాసించి జన్మసార్థకమైనట్లుగా భావిస్తాం !

వ్యాసోచ్ఛిష్టం జగత్సర్వమ్.... అనే మాట యథార్థం. భారతమనే ప్రపంచంలో ఏదుందో అదంతా ఆయన రచనల్లో ఉంది. ఆయన చూడని కోణంలేదు. వాడని పదమూలేదు. అయితే కొందరు ఆయన చెప్పినవి అనుసరిస్తున్నారు. ఎక్కువ మంది అనుసరించడంలేదు. భారత రచనానంతరం ఓ శిష్యుడు ఈ విషయం అడిగితే, అందుకు ఆయన ఇలా అన్నారు.

**శ్లో॥ ఊర్ధ్వబాహు విరౌమ్యేష – నచకశ్చిత్ శ్రుణోతిమే ।**
**ధర్మాదర్థశ్చ కామశ్చ – సధర్మః కింన సేవ్యతే ॥**

రెండు చేతులుపై కెత్తి చెబుతున్నాను ; కాని ఎవరూ వినడంలేదు. ధర్మాన్ని అనుసరించి అర్థకామాలు పొందండి అంటున్నాం ! అటువంటి ధర్మాన్ని ఎవరూ వినడంలేదు. ఇంకేముంది జై వ్యాసా ! మహాత్మా అందాం !!

**అనుసరణ : ధర్మవీర**



# ధనానికి దాసోహం

**కులము గల్గువాడు గోత్రము గలవాడు**
**విద్యచేత విఱ్ఱవీగువాడు**
**పసిడి గల్గువాని బానిస కొడుకులు**
**విశ్వదాభిరామ వినురవేమ ! (వే. ప : 80)**

**అర్థం :** కులము + కల్గువాడు = పుట్టుకతో తనది గొప్ప కులం అని భావించేవాడు; గోత్రము + కలవాడు = పూర్వం ఆ కులంలో మూలవిరాట్టుగా ఉన్న గొప్ప వారితో గాని, గొప్ప అంశతో గాని ఏర్పడ్డ పేరు గల గోత్రమున్న వాడు ; విద్యచేత = చదువువల్ల వచ్చిన జ్ఞానంచేత ; విఱ్ఱవీగు వాడు = గర్వించేవాడు ; పసిడి + కల్గువాని = బంగారం ఉన్నవాని– ద్రవ్యం ఉన్న వానికి ; బానిస కొడుకులు = దాసులు – ఒకరిచేతి క్రింద పనిచేసే బానిసలు.

**భావం :** కులంచేత గొప్పవాడు ; గోత్రంచేత పెద్దవాడు విద్యచేత ఉన్నతుడు ఈ ముగ్గురు కూడా ధనవంతునికి బానిసలే.

**వ్యాఖ్య :** యోగవేమన ఇంత కరాఖండిగా చెప్పడం అనేది ఆయన సత్యవాది కావడంవల్లనే. యథార్థవాది లోకవిరోధి. కాని సత్యాలు పలికిన యోగి మాత్రం లోక విరోధి కాలేదు. కారణం ఆయన తత్త్వవేత్త. లోకం పోకడలు తెలిసిన దార్శనికుడు. అందుకే సార్వకాలీన సత్యాలెన్నో చెప్పాడు.

లోకంలో కొందరు తమది గొప్పకులం అని బడాయిలు పలుకుతారు. మరికొందరు తమ గోత్రం గొప్పదని ప్రగల్భాలు కొడతారు. వేరే ఒకడు తానే జ్ఞానినని ధిషణాహంకారంతో వ్యవహరిస్తాడు. కాని ఈ ముగ్గురు కూడా ధనమున్న వాని ముందు తలవంచుతారు. అందువల్లనే ఈ సత్యాన్ని తెలిపే **"ధనంమూలమిదంజగత్"** అనే సంస్కృత సూక్తి బహుళ ప్రచారాన్నిర పొందింది.

అయితే కులమున్నా లేకున్నా, గోత్రమున్నా లేకున్నా, జ్ఞానమున్నా లేకున్నా అహంకారం లేని వాడే గొప్పవారు. ధనముంది అహంకారం లేనప్పుడు మాత్రమే అతడూ గొప్పవాని క్రిందనే జమ.

– *ఆచార్య కసిరెడ్డి*

Date of Publication : 23.07.2018 - Posted pm 26, 27th
LICENCE NO. H/SD/ 517 /18-20 DT. 12.03.2018
RNI No. TELBIL/2002/08571
SIVANANDA BHARATHI (MONTHLY)

## యోగ క్షేమాలు చూస్తా!

**మంచి శ్లోకం**

శ్లో॥ అనన్యా శ్చింతయంతోమాం । యేజనాః పర్యుపాసతే ।
తేషాం నిత్యాభియుక్తానాం । యోగక్షేమం వహామ్యహమ్ ॥ (గీత : 9-22)

భావం : ఎవరు నన్ను నిత్యం ఏకాగ్రతతో చింతిస్తారో, ఉపాసిస్తారో, అట్టివారి యోగ క్షేమాలు (మంచి చెడ్డలు) నే నే ధరిస్తాను (వారికే కష్టాలు రాకుండా చూస్తాను).

## పరమయోగి పరమాత్మే!

**మంచి పద్యం**

ఆ.వె. గొఱ్ఱెలు పదివేలు కూడియుండినచోట
తల్లి నెఱిగి వచ్చు దానికొదమ
పరమయోగి నెఱిగి భక్తుండువచ్చురా !
విశ్వదాభిరామ వినురవేమ ! (యోగి వేమన)

భావం : పదివేల గొఱ్ఱెలు పెద్ద గుంపుగా ఒక దగ్గర కలిసి ఉన్నా, అందులోని తల్లిని గుర్తించి గొఱ్ఱె పిల్ల (కొదమ) దాని దగ్గరకు చేరుతుంది. అదేవిధంగా ఋషులలో, మునులలో మరియు యోగులలో కలిసి ఉన్న పరమ యోగిని (పరమాత్మను) గుర్తించి భక్తుడు ఆయన సన్నిధికి చేరుకొంటాడు.

**Book - Post (Printed Matter)**

To

________________________________

________________________________

________________________________

________________________________

Printed and Published by
G. SUDHIR KUMAR on behalf of A.P. DIVINE LIFE SOCIETY,
Printed at Natural Gray Offset Press, # 10-2-11/1, Opp. IDBI Quarters,
I.T. Towers Road, AC Guards, Hyderabad - 500004,
Published at : A.P. DIVINE LIFE SOCIETY SIVANANDA ASHRAM
6-1-110, Padmaraonagar, Secunderabad - 500 025.
Email : apdlssec@gmail.com, website : http://apdls.yolasite.com
Editor : Acharya Kasireddy Venkat Reddy.
Tel : 040-27503274